విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,మంగళవారం 31,అక్టోబర్ 2023

ఇళ్ల స్థలాలు కబ్జా...

▶▶ ఫిర్యాదు చేసిన చర్యలు లేవు

▶▶ రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని మిట్ట కందల గ్రామంలో మైనార్టీ కుటుంబాలు సుమారు 20 కుటుంబాలు సర్వేనెంబర్ 320లో 0.58 సెంట్ల విస్తీర్ణంలో గత 60 సంవత్సరాల నుండి ఇల్లు నిర్మించుకొని నివాసాలు కొనసాగిస్తున్నారు కానీ ఈ సర్వే నంబర్లు అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ స్థలాన్ని కబ్జా చేసి వారి పేర్లపై ఆన్లైన్లో లో ఎక్కించుకున్నారు ఈ విషయంపై గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీని ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని సోమవారం స్పందనలో సంబంధించిన మైనార్టీలు కాజా మొహిద్దీన్, ఖాదర్ వలీ, మౌలాలి, కరీంసా, మున్న, ఫైల్ మాన్ ,మౌలాలి లు డిప్యూటీ తాసిల్దార్ పటాన్ బాబుకు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న మా ఇంటి స్థలాలను ఇతరులకు ఎలాగా ఆన్లైన్లో చేస్తారని వారు ప్రశ్నించారు అన్ని కరెక్ట్ గా ఉన్నా వారివే ఆన్లైన్లో చేయక కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఇలాంటివి ఎలా చేస్తున్నారని వారు ప్రశ్నించారు మా ఇంటి నంబర్లపై ప్రభుత్వానికి ఇంటి పన్ను కూడా చెల్లిస్తున్నామన్నారు, ఈ విషయంపై గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ వాటిపై ఎలాంటి స్పందన లేదన్నారు ఇప్పటికైనా స్పందించకుంటే ధర్నా చేపడతామని వారు తెలిపారు. స్పందించిన డిప్యూటీ తాసిల్దార్ పటాన్ బాబు ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి పంపామని పొరపాటున ఈ భూమి ఇతరులపై ఎక్కిందని దాన్ని సరిచేసి మీ పేర్లతో ఎక్కిస్తామన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మందుల మాఫియాపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రభుత్వాసుపత్రిలో వైద్యం కోసం వస్తున్న పేద ప్రజలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు ఇవ్వకుండా బయటికి రాస్తున్న డాక్టర్లపై విచార ణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు నంద్యాల జిల్లా ఎఐవై ఎఫ్ కార్యదర్శి నాగరాముడు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాగరాముడు మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యం కోసం వస్తున్న పేద ప్రజలకు డాక్టర్లు బయట ప్రైవేట్ మెడికల్ స్టోర్ కు మందులు రాసిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.న్యూరో, హార్ట్ కు సంబంధించిన డాక్టర్లు కూడా ప్రభుత్వాసుపత్రిలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న మందులు మాఫియాపై విచారణ చేపట్టి, న్యూరో, హార్ట్ సర్జన్లు, డాక్టర్లను తక్షణమే నియమించాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో గల బర్డ్స్ ఉన్నత పాఠశాల కు చెందిన సంజనా,శ్రీ, భార్గవిరెడ్డి,వైష్ణవిలు అంతర్జాతీయ స్థాయి జంప్‌రోప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సింధూర తెలిపారు.సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 17 వరకు తెనాలిలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన సంజనాశ్రీ,భార్గవిరెడ్డిలు బంగారు పతకాలను,వైష్ణవి వెండి పతకాన్ని సాధించారని తెలియజేశారు.అద్భుత ప్రతిభ కనబరచిన వీరు అంతర్జాతీయ స్థాయి కి ఎంపికయ్యారన్నారు.త్వరలో థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్‌లో జరిగే అంతర్జాతీయ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.విద్యార్థులను,శిక్షకుడు రవిశంకర్‌ను బర్డ్స్ సంస్థల అధినేత పాల్‌జారావు,హెచ్ఎం సింధూర,ఇంచార్జ్ హెచ్ఎం బార్నబాస్,కోఆర్డినేటర్ భాస్కర్,బోధన,బోధనేతర సిబ్బంది అభినందించారు.

త్రోబాల్ క్రీడా విజేతలకు ట్రోఫీ ప్రధానం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందుగల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడా ప్రాంగణం నందు నిర్వహించిన ఏడవ జిల్లా స్థాయి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి త్రో బాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. కర్నూల్, నంద్యాల జిల్లా నలుమూల నుండి 108 టీమ్స్ పాల్గొన్నాయి. బాలికల విభాగంలో ప్రథమ స్థానం గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్, ద్వితీయ స్థానం గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, నంద్యాల, తృతీయ స్థానం విజ్ఞాన పీఠం, కర్నూల్, బాలుర విభాగంలో ప్రథమ స్థానం శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ , ద్వితీయ స్థానం విజ్ఞాన పీఠం కర్నూల్, తృతీయ స్థానం జిల్లా పరిషత్ హై స్కూల్ భాగ్యనగరం క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ బాలుర బాలికల విభాగంలో విజేతలుగా నిలిచి డబుల్ క్రౌన్ సాధించారు. బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిదులుగా ఎమ్మెల్సీ ఇషాక్ భాష, గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ పి. దస్తగిరి రెడ్డి, రామకృష్ణారెడ్డి, డాక్టర్ జి. రవికృష్ణ, చిన్నపరెడ్డి పాల్గొని ఫైనల్ మ్యాచ్ తిలకించి క్రీడాకారులకు ట్రోఫీని ప్రధానం చేశారు.

రైల్వే మంత్రి రాజీనామా చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : పలాస ప్యాసింజర్ రాయగడ ఎక్స్ ప్రెస్ రైలు ప్రమాదం రైల్వే వ్యవస్థ ఆధ్వాన్న స్థితికి అద్దం పడుతోంది ఈ మధ్య జరుగుతున్న రైల్వే ప్రమాదాలకు నైతిక బాధ్యత వహించి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజీనామా చేయాలని బనగానపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాలు యాదవ్ డిమాండ్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బాలు యాదవ్ మాట్లాడుతూ విజయనగరంలో జరిగిన రైల్వే ప్రమాదం చాలా బాధాకరమని అన్నారు.రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు.గతంలో కూడా రైల్వే ప్రమాదంలో 200 మంది చనిపోవడం జరిగిందని ఒక్కొక్కరికి 20 లక్షల ఎక్స్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని అలాగే వారితో పాటు కూడా నిన్న జరిగిన మృతుల కుటుంబాలకు మరియు క్షతగాత్రులకు కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

విశాలాంధ్ర - నందికొట్కూరు : చోడవరం చిత్రకళ నిలయం వారు నిర్వహించిన ఆల్ ఇండియా డ్రాయింగ్ కాంపిటీషన్లో నందికొట్కూరు పట్టణానికి చెందిన స్కాలర్ స్కూల్ కు చెందిన ఐదు మంది విద్యార్థిని విద్యార్థులు బంగారు పథకాలు సాధించడం జరిగిందని స్కాలర్ స్కూల్ డైరెక్టర్ కాలూరి శివప్రసాద్ సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ఈ ఐదు మంది విద్యార్థిని విద్యార్థులకు నవంబర్ 4వ తేదీన చోడవరంలో బంగారు పథకాలు, ప్రశంస పత్రాలు చోడవరం చిత్రకళ నిలయం వారు అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ మాస్టర్ శ్రీను స్కూల్ అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులను అభినందించడం జరిగింది.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం కోటయ్య తెలిపారు.సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ అండర్ -17 బాలుర విభాగంలో పాఠశాలకు చెందిన సాయిచరణ్,కార్తిక్‌లు,బాలికల విభాగంలో నవ్యశ్రీ,హరితలు,అండర్-14 బాలుర విభాగంలో మాబుషరీఫ్,బాలికల విభాగంలో లక్ష్మీకళ్యాణీ,మనీషాలు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 11 న కర్నూలు లో జరిగిన ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారన్నారు. నవంబర్ 4 న ఒంగోలు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్ -17 క్రీడాకారులు ,గుంటూరులో జరిగే పోటీలలో అండర్ - 14 కు చెందిన క్రీడాకారులు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం కోటయ్య,పిడి దాదాపీర్,పిఈటి భారతి,ఉపాధ్యాయులుశాస్త్రి,రవీంద్రారెడ్డి,శ్రీనివాసులు,శివశంకర్,మహబూబ్‌భాష, నరసింహారెడ్డి,హరిహరనాధరెడ్డి,వెంకటరాముడు,వినయ్‌కుమార్,సురేషప్ప తదితరులు అభినందించారు.

ఏజెన్సీ నిర్వాహకుల నిర్లక్ష్యం...విద్యార్థులకు అందని గుడ్లు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : పాఠశాలలో అమలయ్యే మధ్యాహ్న భోజన పథకాల్లో గుడ్లను సరఫరా చేసే ఏజెన్సీ నిర్లక్ష్యం వల్ల సోమవారం విద్యార్థులకు గుడ్లు అందలేదు. స్థానిక మోడల్ స్కూల్లో 250 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి మెనూ ప్రకారం సోమవారం గుడ్లను అందించవలసి ఉంది. అయితే ఏజెన్సీ నిర్వాహకులు నిర్ణీత సమయంలో అందజేయలేకపోవడంతో పక్కనే ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 200 గుడ్లను బదులు తీసుకువచ్చారు. ఈ గుడ్లను వంట చేసేవారు ముందుగా నీటిలో వేయడంతో 50 గుడ్లు తేలాడాయి. మిగిలిన

చెడిపోయిన గుడ్లను పక్కన వేసిన దృశ్యం

150 గుడ్లను ఉడకబెట్టగా తరువాత వాటిని శుభ్రపరుస్తుండగా దుర్వాసన వెదజల్లింది. దీంతో ఆ గుడ్లను సైతం పక్కన పడవేశారు. విద్యార్థులకు ప్రత్యామ్నాయంగా టమోటోతో కర్రీ చేసి బోజన సదుపాయం కల్పించారు. ఈ విషయమై ఎంఈఓ వీర ప్రతాప్ రెడ్డిని వివరణ కోరగా పాఠశాలలకు బనగానపల్లెకు చెందిన ఏజెన్సీ గుడ్లను సరఫరా చేస్తుందని, వీరు నిర్లక్ష్యం వహిస్తున్న మాట వాస్తవమేనని, అన్ని పాఠశాలలోని గుడ్లను పరిశీలించి ఏజెన్సీ నిర్వాహకులపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

విద్యార్థులకు ఫీజులు రద్దు చేయాలి

విశాలాంధ్ర-డోన్ : పేద విద్యార్థుల అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం డోన్ మండలంలో దొరపల్లె గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆర్గనైజ్ కార్యదర్శి బి నారాయణ, మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు విజయుడు వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అతివృష్టి కారణంగా ఈ సంవత్సరం తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి ముఖ్యంగా రాయలసీమ తో పాటు ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాలలో అత్యంత దారుణంగా కరువు చాయలు ఏర్పడ్డాయన్నారు. డౌన్ టు ఎర్త్ సంస్థ విశ్లేషణ ప్రకారం ఆంధ్రప్రదేశ్లో కోస్తా తీరం వెంబడి ఉన్న జిల్లాల్లో కూడా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని విశ్లేషణ చేసిందన్నారు. కరువు నుండి పేదలను వ్యవసాయ కూలీలను, రైతులను విముక్తి చేసి వలసలు ఆపడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని, ప్రధానంగా వ్యవసాయ పనులు లేక గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతున్నాయన్నారు.డోను మండలంలోని కామగాని కుంట్ల గ్రామ సచివాలయం పంచాయతీ కార్యదర్శి డోన్ నియోజకవర్గం కార్యదర్శి ఆర్.వరరాజు రాజులు పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.ఈ కార్యక్రమంలో రంగనాయకులు,పకీరప్ప తాత పాల్గొన్నారు

కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అఖిల భారత కిసాన్ మహాసభ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు.ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలోతహసిల్దార్ రాజశేఖర్ బాబుకు ఎంపీడీవో,విద్యుత్ అధికారి ఏడిఏ శ్రీనివాసులుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు మొక్కజొన్న పత్తి ఉల్లి మిరప కొర్ర కంది మినుము పెసలుతదితర పంటలుసాగు చేశారని వర్షాలు లేక పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మొక్కజొన్న పదికింటలు కూడా రావడం లేదన్నారు పత్తి పూర్తిగా తెగులు సోకి ఎండిపోవడం జరిగిందన్నారు.ప్రభుత్వం నందికొట్కూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతులకు కౌలు రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలనిరైతుల రుణాలు రీ షెడ్యూలు చేయాలని. మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు 200 రోజులు కల్పించాలని రోజువారి కూలీ 600 ఇవ్వాలని వలసలను నివారించాలని కరువు సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని కోరారు. లేకపోతే రైతు వ్యవసాయ కూలీల సమీకరించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో నాయకులు.బి ఉపేంద్రఎన్ కృష్ణుడు వడ్డే చిన్నన్న రాజు సుధాకర్ సామేలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలను సందర్శించిన చైర్మన్

విశాలాంధ్ర - నందికొట్కూర్ : నందికొట్కూరు పట్టణంలోని మారుతి నగర్, సాయిబాబా పేట, హాజీ నగర్ పరిధిలో ఉన్నటువంటి సచివాలయాలను సోమవారం పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందే విధంగా సచివాలయం సిబ్బంది, వాలంటీర్ల పని విధానం ఉండాలనీ సిబ్బందికి సూచించారు. ఇల్లు లేని వారికి జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి స్థలాలు ఇవ్వడం జరిగిందని, ఇంకా ఎవరైనా అర్హత కలిగి ఉండి స్థలాలు రాని వారు ఉంటే వారిని గుర్తించి మా దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి సహకారంతో నందికొట్కూరు పట్టణాన్ని ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలన, ప్రస్తుత జగనన్న ప్రభుత్వ పాలనకు ప్రజలు తేడా గమనించాలన్నారు. నవంబర్ నెలలో ఆపు బాబు నీ నాటకం, జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దీనికి సచివాలయ కన్వీనర్లు, గృహ రథసారథులు బాధ్యతగా పనిచేసినందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు లాలూ ప్రసాద్, సమీరాభాను, అబ్దుల్ రావు ఫ్, ఉస్మాన్ బేగ్, అబూబకర్, చింత విజ్జి, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మతి భ్రమించినట్లు మాట్లాడడం దురదృష్టకరం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జిగాల్ల లింగన్న

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : బిజెపి రాష్ట్ర రథసారథి శ్రీమతి దగ్గుబాటి పురుందేశ్వరి మద్యం సేవించుతారు అని వైసీపీ ఎంపీ విజయ సాయి రెడ్డి మాట్లాడడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అని ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జిగాల్ల లింగన్న ఖండించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుడంకాయల దొంగ అంటే భుజాలు తడుము కున్నట్లు ఎం.పి విజయ సాయి రెడ్డి మతి భ్రమించినట్లు మాట్లాడడం దురదృష్టకరం అన్నారు. కల్తీ మద్యం వ్యాపారం చేస్తూ కోట్లాది రూపాయలు ప్రజాధనం కొల్లగొడుతూ రాష్ట్రాన్ని దివాళ తీయిస్తున్నారన్నారన్నారు. బూర్జువా నాయకులు ఓకే నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రిగ్గింగ్ ఓట్లకు పాల్పడుతూ పబ్బం గడుపుకుంటున్నారు. వారిలో దమ్ము ధైర్యం ఉంటే రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో అయినా నిలబడాలి స్వచ్ఛమైన ఓట్లు పొందగలగాలి అది ఒక బీజేపీ కార్యకర్తలకు మాత్రమే సాధ్యమని ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ వారికి చదువుకున్న వారికి స్వయం ఉపాధి పథకాల కింద ఐదు సంవత్సరాల నుండి ఎలాంటి లోన్స్ కానీ ఇంతవరకు ఇవ్వలేదని రోడ్ల విషయమైతే అది చెప్పనే చెప్పాల్సిన అవసరమే లేదు నరేంద్ర మోడీ గారు ఇచ్చిన గ్రామీణ సడక్ యోజన నేషనల్ హైవే రోడ్లు తప్ప రాష్ట్ర ప్రభుత్వం స్వతహాగా వేసిన రోడ్లు ఏమాత్రం లేవని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాలకు స్టిక్కర్లేసుకుని మావి అని చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు ఉన్నాయని అందుకు ఎంపీ విజయసాయి రెడ్డి భేషరతుగా రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరికి క్షమాపణలు చెప్పాలని తన వ్యాఖ్యలను వెనక్కితీసుకోవాలని హెచ్చరించారు. జిల్లా బిజెపి అధికార పీఠం ప్రతినిధి అప్ప పోగుల వెంకటసుబ్బయ్య, కోవెలకుంట బిజెపి మండల నాయకులు బీసీ దస్తగిరి, చిన్న బాబు, కంబగిరి రాముడు, జహంగీర్ భాష బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్

విశాలాంధ్ర - ఆదోని : రాబడిన సమాచారం మేరకు ఆదోని టౌన్ లోని ఇస్వి రోడ్ లోని బాలకొలను గుడి వద్ద సిబ్బంది సహాయంతో సోమవారం నలుగురిని అరెస్ట్ చేయడం జరిగిందని వన్టౌన్ సీఐ విక్రమసింహ తెలిపారు. సిఐ మాట్లాడుతూ 18 బాక్సుల ఆఫీసర్స్ ఛాయిస్ కర్ణాటక టెట్రా ప్యాకెట్ల తెలంగాణ ఎన్నికల కోసం విక్రయించడానికి బాల కొలను గుడి సమీపంలో డంప్ చేశారని రాబడిన సమాచారం మేరకు సిబ్బంది సహాయంతో పట్టుకొని తనిఖీ చేయగా బోయగేరి కి చెందిన బోయ కార్తిక్ , వాల్మీకి నగర్ కి చెందిన రామంజీ, భావాజీపేట కి చెందిన వెంకటేశ్ మరియు బోయ గుంటి వారిని అదుపులోకి తీసుకొని విచారించి వారి వద్ద నుండి 18 బాక్సుల కర్ణాటక మద్యం వారి నుండి స్వాధీనం చేసుకొని నలుగురిని అరెస్టు చేసి , కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మద్యం ని తరలించడానికి ఉపయోగించిన ఏపీ 21 యం 6235 అను నంబర్ కల్గిన సిబిజెడ్ బ్లాక్ కలర్ మోటార్ సైకిల్ నీ కూడా సీజ్ చేసి వారిని రిమాండ్ కి తరలించడం జరిందని తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది మద్దిలేటి, రంగస్వామి,లక్ష్మణ,సుధీర్, అయ్యన్న , మధు లు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : ఇంటి వద్దకే పథకాలు వస్తున్నాయని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చింతలచెరువు గ్రామం లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఎంపీపీ వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిటీసి రాజేశ్వరి,వైసీపీ నాయకులు,కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమస్యలను సత్వరమే పరిష్కారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, గణపతి రెడ్డి,లక్ష్మిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,బచ్చు సుబ్రమణ్యం,హనుమంతరెడ్డి,సుమన్,వేణు, నారాయణరెడ్డి,మాజీ సర్పంచ్ సుబ్బలక్షు మ్మ,జయరామిరెడ్డి,ఎంపీటీసీలు పత్తినారాయణ,లక్ష్మిరెడ్డి,పుల్లయ్య, దస్తగిరి, రాముడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్,ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఏఈలు షాజహాను,కొండారెడ్డి,షఫివుల్లా,పంచాయితీ కార్యదర్శి స్వప్న,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీలమ్మ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల సర్వేయర్ పై విచారణ జరిపించండి

విశాలాంధ్ర - నంద్యాల : డోన్ మండల రెవిన్యూ సర్వేయర్ జగదీష్ అవినీతికి అంతులేకుండా పోయిందని రైతులను బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా డోన్ మండలం 44 గ్రామాలతో పాటు 32 వార్డులతో మున్సిపాలిటీ ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న శాశ్వత భూహక్కు, శాశ్వత భూ రక్ష పథకం ద్వారా గ్రామాలలో రైతుల భూములను రీ సర్వే జరుగుతున్న సర్వేలలో మండల సర్వేయర్ జగదీష్ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రైతుల భూములను రీసర్వే చేయకుండా లంచాలు ఇచ్చిన వారికి మాత్రమే రీసర్వే చేస్తూ రైతులను ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆరోపించారు. జగదీష్ పై జిల్లా ఉన్నతాధికారితో విచార జరిపించి సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.

ఉద్యోగి పై దాడి చేసినా వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -నంద్యాల రూరల్ : నెల్లూరు జిల్లా, కావలిలో ఆర్ టి సీ బస్సు డ్రైవర్ బత్తుల రామ్ సింగ్ పై దాడి చేసిన వైసీపీ కార్పొరేటర్ సుదీర్ తన అనుచరులు అయిన 14 మంది దుండగులను వెంటనే పోలీసులు అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. జీతాలు బత్యాలు సరిగా ఇవ్వకపోగా కనీస భద్రత కూడా కరువైందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, హోంమంత్రి, రవాణా శాఖ మంత్రి, డిజిపి తక్షణమే స్పందించి పూర్తి విచారణ జరిపించి నిష్పక్షపాతంగా దోషులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దాడి చేసిన దుండగులపై అత్యాయత్నం కేసు నమోదు చేయాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వేరొకరిపై ఇటువంటి దాడులు జరగకుండా శాంతి భద్రతలను కాపాడలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. సమావేశంలో భూపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- డోన్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కొరకు ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.మండలంలో మొత్తం 19 సచివాలయాలు ఉన్నాయని, కొన్ని గ్రామాలను సమన్వయంగా కలిపి ఆయా సచివాలయాల ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకం ద్వారా దాదాపు పదివేల నుండి 12వేల వరకు ప్రజలు జగనన్న అరోగ్య సురక్ష పథకం ద్వారా లబ్ధి పొందినట్లు శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యంగా ఈ పథకం ద్వారా రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, షుగర్ వంటి వైద్య పరీక్షలకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని మండలంలోని వెంకటాపురం గ్రామంలో నేడు చేపడుతుండడంతో ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకోవాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - నంద్యాల : జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండని ఎమ్మెల్సీ ఇషాక్ బాషా కోరారు. ఐదవ వార్డు కౌన్సిలర్ అరిఫ్ నాయక్ ఆధ్వర్యంలో నంద్యాల ప్రకాశం పార్క్ వద్ద ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, 5వ వార్డు కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్, వైద్యాధికారులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తాం



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని విజయ పాల డైరీ చైర్మన్ ఎస్వి జగన్ మోహన్ రెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ స్వరూప అన్నారు. సోమవారం వారి స్వగృహంలో 38 మందికి టిడ్కో గృహాలు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డిలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్ఆర్ రైతుభరోసా ప్రారంభం

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలో రూ.23.90 లక్షలతో నిర్మించిన వైయస్ఆర్ రైతుభరోసా కేంద్రం, రూ.20.80 లక్షలతో నిర్మించిన వైయస్ఆర్ విలేజ్ హెల్త్ క్లీ నిక్లను వైకాపా రాష్ట్ర కార్యదర్శి కె.ప్రదీప్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రాములమ్మ, ఎంపిటిసి సభ్యురాలు రాజేశ్వరి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డిలతో కలిసి పత్తికొండ ఎమ్మెల్యే కె. శ్రీదేవి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలలోని మద్యాహ్న భోజనాన్నిఎమ్మెల్యే కె.శ్రీదేవమ్మ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వ్యవసాయ అధికారులు,ప్రజలు, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,మంగళవారం 31,అక్టోబర్ 2023

సాగునీరు అందించి పంటలను కాపాడండి

కాలువపై అక్రమ మోటార్లను గుర్తిస్తున్న తిమ్మాపురం రైతులు

నీరు లేక ఎండిపోయిన మిరప పంట

విశాలాంధ్ర - చిప్పగిరి : ఆలూరు బ్రాంచ్ కెనాల్ కింద ఎనిమిదవ డిస్ట్రిబ్యూటర్ కింద ఉన్న ఆయకట్టు పొలాలకు సాగునీరు వదిలి మా పంటలు కాపాడాలని రైతులు ఇరిగేషన్ అధికారులకు మరియు పోలీస్ అధికారులకు తిమ్మాపురం గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు. దీంతో సోమవారం మండల వైసీపీ కన్వీనర్ జూటూరు మారయ్య ఆధ్వర్యంలో బెల్డోన గ్రామ రైతులు మరియు మల్లికార్జున పల్లి గ్రామ రైతులతో మాట్లాడడం జరిగింది.ఎనిమిదవ డిస్ట్రిబ్యూటర్ కింద ఉన్న ఆయకట్టు పొలాలకు సాగునీరు వదిలి మా పంటలను కాపాడితే మా కుటుంబాలను కాపాడినవారవుతారన్నారు.ఏడవ డిస్ట్రిబ్యూటర్ నుండి ఎనిమిదోవ డిస్ట్రిబ్యూటర్ మధ్యలో బెల్డోన గ్రామానికి చెందిన నాన్ ఆయకట్టు రైతులకు సంబంధించిన అక్రమ డీజిల్ మోటర్లు దాదాపు 30 కి పైగా అమర్చుకుని మాకు రావలసిన సాగునీరును అక్రమంగా పైపులు ద్వారా కిలోమీటర్ల మేర నీటిని తరలించకపోతున్నారని అక్రమ డీజిల్ మోటార్లను అరికట్టి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని రైతులు విన్నవించడం జరిగింది. దీంతో నాన్ ఆయకట్ట రైతులతో మాట్లాడి మీ పొలాలకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నాన్ ఆయకట్ట రైతులు అక్రమంగా డీజిల్ మోటర్లు అమర్చుకొని నీటిని తరలించుకొని పోవడం వల్లనే ఎనిమిదవ డిస్ట్రిబ్యూటర్ కింద ఉన్న ఆయకట్టు రైతులు పొలాల్లో పంటలు పూర్తిగా ఎండిపోయే దుస్థితికి చేరుకున్నాయని కనుక ఆయకట్టు రైతులను దృష్టిలో ఉంచుకొని సాగనీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి ఆయకట్ట రైతులకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తిమ్మాపురం హేమంత్ కుమార్, మల్లికార్జున పల్లి రామాంజనేయులు, నాగరాజు, ఎల్లప్ప, పాపన్న, లక్ష్మన్న , వీరేష్ ఆంజనేయ , ఉసేని తదితరులు పాల్గొన్నారు.

ప్రాన్స్ అండ్ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

కలెక్టర్ డాక్టర్ జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నవంబర్ 3,4,5 వ తేదీల్లో కర్నూలు నగరం లోని రావూరి గార్డెన్ లో ప్రాన్స్ అండ్ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్‌జి.సృజన పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కర్నూలు హైదరాబాద్ హై వేలో కల్లూరు ఎస్టేట్ సమీపంలోని రావూరి గార్డెన్స్ లో నిర్వహించనున్న ప్రాన్స్ అండ్ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రాన్స్ అండ్ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేపలు, రొయ్యల వినియోగం పెంచడం, వీటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం కోసం ఈ ఫిష్ - ప్రాన్స్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలియజేశారు. అంతే కాకుండా ఆసక్తి కల వారు మత్స్య రంగంలో గల ఉపాధి అవకాశాల గురించి కూడా తెలుసుకోవచ్చని సూచించారు. నగర ప్రజలు ఈ ఫెస్టివల్ లో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఉపసంచాలకులు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా కౌన్సిల్ విస్తృత సమావేశం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నవంబర్ 2వ తేదీన ఆదోని లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.జగన్నాథం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య,సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య హాజరవుతున్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర మహాసభలు,జిల్లా ముఖాసభలు,సభ్యత్వం గురించి చర్చించడం జరిగింది.రాష్ట్ర మహాసభలు రాజమండ్రిలో జనవరి 5,6 తేదీల్లో జరుగుతున్నాయి. జిల్లా మహాసభలు ఎమ్మిగనూరులో డిసెంబర్ 2,3 తేదీల్లో జరగబోతున్నాయి.ఈ లోగా సభ్యత్వం పూర్తి చేయాలి.మహాసభలకు ఊరేగింపునకు సన్నద్ధం కావాలి. ఈ విషయాలన్నీ చర్చించుకునేందుకు నవంబర్ 2 వ తేదీన ఆదోనిలో జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు ఆహ్వానితులు సకాలానికి హాజరుకావాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

మంత్రాలయం కు కర్ణాటక భక్తుల పాదయాత్ర

విశాలాంధ్ర-హొళగుంద : బళ్ళారి జిల్లాలోని సిరుగుప్ప తాలూకా పరిధి లోని కరూర్ గ్రామం నుండి దాదాపు 500 మంది కర్ణాటక భక్తులు మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శన కోసం సోమవారం హొళగుంద మీదుగా పాదయాత్ర చేశారు. కరూర్ లోని లక్ష్మీ దేవి ఆలయం బసవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పాదయాత్ర చేశారు.పాదయాత్రకు గ్రామ పెద్దలు హనుమాన రెడ్డి రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. రాఘవేంద్ర స్వామి దర్శన కోసం పాదయాత్ర చేస్తున్నామని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యంగ వర్షాలు సమృద్ధిగా కురవాలంటూ ప్రార్థన చేస్తామన్నారు. కర్ణాటక భక్తులకు హెబ్బటం లో రెడ్డి జన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కర్ణాటక భక్తులతో సవరమ్మ దేవి ఆలయం కిటకిటలాడింది.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆస్పరి : మండలంలోని చిరుమాన్ దొడ్డి గ్రామానికి చెందిన బదినేపాటి మహానంది(58) అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు.వివరాల మేరకు సోమవారం ఉదయం వెంకటేష్ హొటల్ దగ్గర ఇడ్లీ తీసుకెళ్లడానికి మహానంది రావడం జరిగిందన్నారు. హొటల్ మీద ఉన్న విద్యుత్ తీగలను కోతలు వల్ల తెగిపోవడంతో హొటల్ రేకుల షెడ్డు కు కరెంటు ఆర్త్ అవ్వడం జరిగింది. గమనించని మహానంది హొటల్ రేకల షెడ్డు ఇనుప పైపును పట్టుకోవడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు గ్రామ ప్రజలు, పోలీసులు తెలిపారు. ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించినట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు. మృతుడు మహానందికి భార్య జయ్యమ్మ, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు .కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. విద్యుత్ షాక్ తో మహానంది మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

మొబైల్ దుకాణం దగ్ధం.. రూ.6 లక్షలు నష్టం

విశాలాంధ్ర - దేవనకొండ : స్థానిక బస్టాండ్ ఆవరణంలోని రాము మొబై ల్స్ దుకాణం లో సోమవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగిం ది. మొబైల్ దుకాణం లోని మొబైల్స్, వాటికి సంబంధించిన పరికరాలు, వస్తువులు మొత్తం కాలిపోవడంతో దాదాపు రూ.6 లక్షలు నష్టం వట్టిలి న్నట్లు యజమాని నేలతలమర్రి రామచంద్ర తెలిపారు.గుర్తు తెలియని వ్యక్తులు నిప్పట్టించడంతో ప్రమాదం చోటు చేసుకున్నట్లు రామచంద్ర స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆలూరు : ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు,తాలూకా అధ్యక్షులు శివలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి హొతూరప్ప, హమాలి నాయకుడు భీమన్న, ఏఐవైఎఫ్ నాయకులు మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ మునెమ్మ మృతి తీరని లోటు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : బోయ బొంతిరాళ్ల గ్రామపంచాయతీ ఏడవ వార్డు మెంబర్ మునెమ్మ మృతి తీరనిలోటని సీపీఐ మండల సహాయ కార్యదర్శి గ్రామ సర్పంచ్ రవి మోహన్ అన్నారు. ఆదివారం అనారోగ్యంతో అర్ధ రాత్రి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే వెళ్లి మునేమ్మ పార్థివ దేహానికి రాజశేఖర్ టిడిపి గ్రామ నాయకులు నబీసాహెబ్, కుంటి మాదన్న,తిమ్మప్ప పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో తన వార్డు పరిధిలో ఓట్లు వేయించేందుకు ఎనలేని కృషి మునెమ్మ చేశారని ఆయన తెలిపారు. వార్డు నివాసులతో ప్రేమ బంధవ్యాలతో అనురాగంగా ఉండేవారని ఆయన అన్నారు.ఆమె అనారోగ్య సమస్యతో మరణించడం బాధాకరమైన విషయమని తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ఆశీస్సులతో తమ కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆయన కోరారు.మునెమ్మ కుమారులు సుంకన్న రంగన్న లను వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.

దౌర్జన్యంగా వేరుశనగ పంట తొలగింపు

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన బోయ గంగన్న అనే రైతుకు చెందిన నెలరోజుల వేరుశనగ పంటను దౌర్జన్యంగా కొందరు ట్రాక్టర్ తో దున్ని తొలగించారు. సోమవారం బాధిత రైతు ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కరివేముల రెవిన్యూ పరిధిలో బోయ గంగన్న అనే రైతుకు 1.34 ఎకరాల పట్టాదారు పొలము ఉంది. ఆ పొలానికి ఆనుకొని ఉన్న కొంత ప్రభుత్వ భూమిని సాగు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే కరివేముల గ్రామానికి చెందిన ఎరుకల రామాంజనేయులు ఆయన కుమారుడు రవి మరి కొంతమంది వ్యక్తులు ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ట్రాక్టర్ తో రెండు ఎకరాల పొలంలోని నెలరోజుల వేరుశనగ పంటను దున్నేశారు. దౌర్జన్యంగా వేరుశనగ పంటను తొలగించడంతో రూ1 లక్ష నష్టం వాటిల్లిందని అందుకు కారకులైన నిందితులపై పై చట్టపరమైన చర్యలు తీసుకుని నష్టపరిహారం వారి నుండి తమకు చెల్లించి న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధిత రైతు ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : కర్నూలు జిల్లా ను కర్నూలు జిల్లాగా ప్రకటించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఏ.గఫూర్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం చేపట్టిన బస్సు యాత్ర పత్తికొండకు చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి కూడా సరైన వర్షాలు కురవ లేదని, అరకొర కురిసిన వర్షాలకు రైతులు సాగు చేసిన పంటలన్నీ ఎండిపోయి తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రమాదకరంగా ఉన్నాయని, కృష్ణా జలాల పంపిణీలో ట్రిబ్యునల్ తీర్పు వెలువడితే హంద్రీనీవాకు చుక్క నీరు కూడా రాదని పేర్కొన్నారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ముఖ్యమంత్రి జగన్, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రశ్నించకపోవడం బాధాకరమన్నారు.మతోన్మాద మోడీని ఇంటికి సాగనంపుదామన్నారు.వైకాపాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన ఎల్లప్పుడూ ఉద్యమాలు చేపట్టేది కమ్యూనిస్టు పార్టీలేనని గుర్తు చేశారు. సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, కృష్ణయ్య, శివ నాగమణి, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, రాష్ట్ర నాయకులు రామకృష్ణ, స్థానిక నాయకులు వీరశేఖర్, దస్తగిరి, కాశీ విశ్వనాథ్, మధుబాబు, కాశన్న, సురేంద్ర, మధు, గిత్తరి రమేష్, తాజుద్దీన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రను ఉద్దేశించి మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్

ఉద్యోగాలు ఇవ్వాలని కలెక్టర్ కు వినతి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో తొలగించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజనకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సుమారు 16 నెలల నుండి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వారి కుటుంబాల పోషణ, పిల్లల చదువుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ కోర్టుకుపోయిన వారు ఉద్యోగ పనిని దాటిన వారు 22 మంది లిస్టు ఇవ్వమని వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ఉద్యోగం పరిమిత దాటినటువంటి ఉద్యోగులకు ఏజ్ రిలాక్సేషన్ కొరకు గవర్నమెంట్ కు ఉత్తరం రాస్తామని ప్రభుత్వం అనుమతి ఇచ్చిన తర్వాత వారికి కూడా ఉద్యోగాలు ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. కలెక్టర్ ను కలిసిన వారిలో రవితేజ, గోవిందములు ఉన్నారు.

ఎంసెట్ మూడో విడత కౌన్సెలింగ్ నిర్వహించాలి... ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : ఎంసెట్ మూడో విడత కౌన్సిలింగ్ వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్య ంలో స్పందనలో కలెక్టర్ డాక్టర్ సృజనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీరాములు గౌడ్, జిల్లా అధ్యక్షుడు సోమన్నలు మాట్లాడుతూ బీటెక్ ఇంజనీరింగ్ కోర్సులకు సంబం ధించి ఈవిద్యా సంవత్సరం మొదటి, రెండవ విడత కౌన్సిలింగ్ నిర్వహిం చారని,అందులో కేవలం 60 శాతం సీట్లు మాత్రమే భర్తీ కావడం జరిగిందని తెలిపారు.ఇంకా 40 శాతం సీట్లు మిగిలి ఉన్నాయని,కొంతమంది విద్యార్థులు రెండవ కౌన్సిలింగ్లో సీటు వచ్చిన వారికి నచ్చని కళాశాలలో సీటు రావడంతో మూడవ కౌన్సిలింగ్ కోసం చాలామంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40% సీట్లు ఖాళీగా ఉన్నా కూడా మూడవ కౌన్సిలింగ్ నిర్వహించకుండా స్పాట్ పేమెంట్ ద్వారా సీట్లను భర్తీ చేయాలని చూస్తుందని పేర్కొన్నారు.దీనివల్ల ఒక విద్యాసంవత్సరానికి రెండు లక్షల నుంచి మూడు లక్షల రూపాయల వరకు చెల్లించి సీటు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని,పేద మధ్యతరగతి చదువు తున్న విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమయ్యే పరిస్థితి వస్తుంద న్నారు.అదేవిధంగా కర్నూలు జిల్లాలో ఇంజనీరింగ్ సీట్లు చాలా వరకు ఖాళీగా ఉన్నాయని వాటిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.వాటిని మేనేజ్మెంట్ కోటాలో అమ్ముకునేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకో వడం చాలా దారుణమన్నారు. జిల్లాలో దాదాపు 50 శాతం సీట్లు ఖాళీగా ఉన్నా యని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తానని గొప్పలు చెప్తా ఉంది కానీ ఆచరణలో మాత్రం విద్య పేరుతో భయంకరమైన దోపిడీ చేస్తుందని తెలిపా రు.తక్షణమే విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి బిటెక్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మూడవ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లాఉపాధ్యక్షుడు రంగస్వామి,శరత్ కుమార్‌లు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : బీటెక్ మూడవ విడత కౌన్సిలింగ్ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, వీరేష్,శివ, రవి, అభిమిత్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ వాల్మీకి అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ప్రస్తుతం కాలానుగుణంగా వాల్మీకులు ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా వివిధ రంగాలలో అభివృద్ధి చెందాలని టిడిపి ఆదోని నియోజకవర్గం మాజీ ఇంచార్జ్,వాల్మీకి ఆది గుడిసి కృష్ణమ్మ అన్నారు.సోమవారం మంత్రాలయం కేంద్రంలో వాల్మీకి మహర్షి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆమె పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి గతంలో కత్తి చేతబట్టడని,కాలానుగుణంగా కత్తి వదిలి కలం అనే ఆయుధాన్ని చేతబట్టి ప్రపంచ దేశాలకే గుర్తుండిపోయేటటువంటి గొప్ప రామాయణాన్ని రచించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు.వాల్మీకుల మధ్య ఏ సమస్య వచ్చినా పార్టీలకతీతంగా కలిసికట్టుగా ఐకమత్యంతో సమీక్షించుకుని సమస్యను అక్కడికక్కడే పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగు యువత జిల్లా నాయకులు గుడిసె రామకృష్ణ, సాదిక్ వలి,రాఘవరెడ్డి, చిరంజీవి,భరత్,వీరేష్ మంత్రాలయం వాల్మీకి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలకు మంచినీటిని సరఫరా చేయాలి

విశాలాంధ్ర - వెల్దుర్తి : వెల్దుర్తి పట్టణంలోని ప్రజలకు కలుషితమైన నీటిని సరఫరాచేయడం దారుణమని,మంచినీటిని అందిస్తామని గొప్పలు చెప్పడం మానుకొని పట్టణ ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని వారికి మంచినీ టిని సరఫరా చేయాలని ముండల సిపిఐ కార్యదర్శి టి.కృష్ణ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తహశిల్దార్ శివరాముడికి సిపిఐ నాయకులు సోమవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా టి.కృష్ణ మాట్లాడుతూ పట్టణంలో గత మూడు నెలల నుండిహంద్రినీవా కాలువ నుంచి కలుషితమైన నీరు రావడంతో ప్రజలు త్రాగడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నీటిని శుద్ధిచేయకుండా అలాగే సరఫరా చేయడంతో నీరు మురికిగా, ఒండ్రుగా రావడంజరిగిందని,ఈ నీటిని త్రాగిన ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురౌతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిచిన్న మాదులు, సిపిఐ నాయకులు ఎల్లప్ప, రైతు సంఘం నాయకులు మాధవకృష్ణ, బాలరాజు ప్రజలు పాల్గొన్నారు.

కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్

విశాలాంధ్ర- గూడూరు : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వామ పక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8 వ తేదీన జరిగే కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.శ్రీరాములు,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి పిలుపునిచ్చారు.గూడూరు పట్టణంలో ఉన్న జూనియర్ కళాశాల లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఉపేంద్ర, మండల నాయకులు రాజు కుమార్, అనిల్, మనోహర్, అంజి సిద్దు, మహమ్మద్ దినేష్, పాల్గొన్నారు.

కరువు బాధిత ప్రజలను ఆదుకోవాలి

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలో ఏర్పడ్డ కరువు పరిస్థితులను అంచనావేసి వెంటనే కరువు బత్యాన్ని ప్రకటించి రైతులను రాష్ట్రప్రజలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసఘం జిల్లా బి.అధ్యక్షులు కృష్ణ,నియోజకవర్గ కార్యదర్శి డి.శేషకుమార్ లు డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపులో బాగంగా సోమవారం గుడూరు మండలం చనుగొండ్ల గ్రామ సచివాలయం దగ్గర ఆదినారాయణ అధ్యక్షతన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు కరువబారిన పడ్డ ప్రజలపై దృసలేదని, విమర్శించారు. వర్షాబావ పరిస్థితుల కారణంగా రైతులకు నష్టపరిహారం అందించాలని,పాత రుణాలను రద్దుచేసి కొత్త రుణాలని ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు గుర్తింపుకార్డులివ్వాలని, వారికి నెలకు 35 కేజీలబియ్యాన్ని అదేవుదంగా నెలకు పది వేల రూపాయలను కరువుబత్యంగా అందించి, విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చెయ్యాలని, కరువు కారణంగా కరెంటు బిల్లులను రద్దు చెయ్యాలని,ఉపాదిహామి పనులను వెంటనే పెట్టి వలసలను నివారించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చనుగొండ్ల గ్రామ వ్యవసాయ కార్మికసంఘం నాయకులు సుదాకర్,రాఘవేంద్ర,అశోక్, ఉరుకుందు,మద్దలేటి, మాదవకిష్టి,జున్ను దుబ్బన్న, కోడుమూరు నేతలు మహేష్,గిడ్డప్ప,సాగర్,హమాలి మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - కర్నూలులీగల్ : కల్లూరు మండలం పర్ల గ్రామంలో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కల్లూరు అర్బన్ 28 వ వార్డులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే. కాటసాని రాంభూపాల్ రెడ్డి.పేద ప్రజలకు మన ప్రభుత్వం అందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

8న విద్యాసంస్థల బంద్

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8 వ తేదీన జరిగే కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. శరత్ కుమార్,ఏఐవైఎఫ్ మండల నాయకులు ఎమ్. రామంజినేయులులు పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న,మండల అధ్యక్షులు మధు,నాయకులు రామంజి, మల్లి, అక్బర్,నరేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వలస నివారణ ఉపాధి తోనే సాధ్యం

విశాలాంధ్ర - దేవనకొండ : గ్రామాలలో వలస నివారించాలంటే ఉపాధి హామీ పథకంతోనే సాధ్యమని తెర్నేకల్ గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం గ్రామ పరిధిలోని పొలాలలో ఉపాధి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. కూలీలకు దినసరి వేతనం రూ.257 నుండి రూ.300 దాక వేతనం వస్తుంది కాబ్బటి వలసలు వెళ్లకుండా గ్రామాలలో ప్రజలు ఉపాధి పథకానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎంపిటిసి సభ్యులు నామాల శ్రీను,చాకలి బడేసాప్,బెన్నే వెంకటరాముడు, కురువ మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వాల్మీకి మధు తదితరులు పాల్గొన్నారు.

హిందూ స్మశాన వాటిక నిధులు స్వాహా

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం కేటాయించిన కోటి రూపాయలు నిధులను వైసీపీ కాంట్రాక్టర్లు, అధికారులు పందికొక్కుల స్వాహా చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు,పట్టణ,మండల కార్యదర్శిలు సుదర్శన్, కల్లుబావిరాజు,సహాయ కార్యదర్శి విజయ్,ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు భీమేష్,వెంకన్న,సహాయ కార్యదర్శి ప్రకాష్‌లు హిందూ స్మశాన వాటికను పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి కోట్ల రూపాయలు అప్పులు తీసుకువచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిధులు కేటాయిస్తే అధికార పార్టీ కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కై పందికొక్కుల్లా స్వాహా చేసి అవినీతికి పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. హిందూ స్మశాన వాటికలో మృతదేహాలను వాహనం చేసేబిల్డింగుకు 2020-21లో 14వ వార్షికోత్సవ సంఘం నిధులు కోటి రూపాయలు విడుదల అయిందని తాత్కాలికంగా ఖర్చు చేసిన విషయం ప్రజలు గమనిస్తున్నారన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులో నమోదు చేసి దోచుకున్నటువంటి సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జరిగిన అవినీతిపై ప్రభుత్వం స్పందించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సీపీఐ నాయకులు పుష్పరాజు, అయ్యన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కర్నూలు నాలుగవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో

m.v.o.p.NO:72/2022

శ్రీమంతుల అనురాధమ్మ వగైరా - అర్జిదారులు

(ఎదురి)

మాదిగ. జె. దేవసహాయం వగైరా - రెస్పాండెంట్లు

"1"వ రెస్పాండెంటుకు నోటీసులు

1)మాదిగా.జె.దేవసహాయం తండ్రి మాదిగ డేవిడ్,మేజర్. R/O ఇంటినం : 2.బీసీ కాలనీ, కారుమంచి గ్రామము, ఆస్పరి మండలం, కర్నూలు జిల్లా, ఓనరు మరియు డ్రైవరు ఆఫ్ బొలెరో వాహనం బేరింగ్ నం : AP-39-TQ - 8621.

పై నంబరు m.v.o.p.లో ఎస్.అనంతరెడ్డి అను నతడు 01-10-2021వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదములో చనిపోయినందున అతనికి నష్ట పరిహారము.రూ. 10,00,000/-లు. ప్రమాదము జరిగిన రోజు నుండి 12%. ప్రకారం వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీ దారులు పైకోర్టులో అర్జీ దాఖలు చేసినారు. ఇందులో '1" వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 20-11-2023వ తేదీ పగలు 10:30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర మేరకు

P.V రమణా రెడ్డి
k. జయంతి
S. సుజాత
అర్జీదారుల పరం అడ్వొకేట్లు, కర్నూలు.